ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

బుధవారం 18 నవంబర్ 2026

చలి పంజా.. తెలంగాణ గజగజ! 11 డిగ్రీలకు పడిపోయింది !

వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18



: తెలంగాణలో చలి మామూలుగా లేదూ భాయ్.. తెల్లారితే చాలు గజగజ వణుకుడే! సంగారెడ్డిలో అత్యల్పంగా 11.2 డిగ్రీలు, రంగారెడ్డిలో 11.3, కామారెడ్డిలో 11.7, వికారాబాద్‌లో 11.8, మహబూబ్‌నగర్‌లో 12 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో 25 జిల్లాల్లో 12 నుంచి 15 డిగ్రీల మధ్య పాదరసం పడిపోయింది. శుక్రవారం నుంచి చలి మరింత పెరిగే అవకాశముందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇఖ..ఏపీ వైపు దూసుకొస్తున్న అక్వాన్ తుఫాన్ ఉత్తర ఏపీ--ఒడిశా వైపు దారి మార్చుకోవడంతో తెలంగాణలో భారీ వర్షాల సూచనలు లేవని నిపుణులు చెబుతున్నారు. అయితే భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.



2లో..

ప్రతి ఇంటికి రూ.5 లక్షల ధీమా.. ఇందిరమ్మ బీమా స్కీమ్ షురూ!



2లో..

ఆర్థిక వ్యవస్థకు డేంజర్ బెల్స్.. అదానీ, అంబానీలపైనే రాహుల్ గురి!



2లో..

యూపీ ఎన్నికలకు బీజేపీ మాస్టర్ ప్లాన్.. ఆరు యాత్రలతో జనాల్లోకి!



3లో..

రూ.50 లక్షల జీతానికి గుడ్‌బై.. తల్లీకూతుళ్ల ఆధ్యాత్మిక బాట!

జమిలి జాతర..తెలంగాణపై కమలం గురి!



- 2028 ఎన్నికలు 2029కు షిఫ్టా..?
- మోదీ ఇమేజ్‌తో పాగా వేయాలన్న వ్యూహమా..?
- కర్ణాటక, తెలంగాణలో అసెంబ్లీ.. లోక్‌సభకు..
- ఒకేసారి ఎన్నికలపై రాజకీయ వర్గాల్లో చర్చ!...

పొలిటికల్ స్పెషల్,ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18:జమిలి ఎన్నికల ముచ్చట మళ్లీ రాజకీయాల్లో హాట్ టాపిక్ అయింది భాయ్..! 2029లో లోక్‌సభతో పాటు కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా ఒకేసారి ఎన్నికలు నిర్వహించే ప్రతిపాదన అమల్లోకి వస్తే, దక్షిణాదిలో తన రాజకీయ బలాన్ని పెంచుకోవాలని బీజేపీ చూస్తోందన్న చర్చ జోరందుకుంది. ముఖ్యంగా తెలంగాణలో అధికారం లక్ష్యంగా కమలం పార్టీ కసరత్తు చేస్తోందన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా.

బీజేపీ లెక్కలివే అంటున్న రాజకీయ వర్గాలు!

తెలంగాణలో 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను ఎదుర్కొంటూ, రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయాలన్నది బీజేపీ లక్ష్యంగా చెబుతున్నారు.జమిలి ఎన్నికలతో జాతీయ అంశాలు తెరపైకి వస్తే ప్రధాని మోదీ ప్రజాదరణ తమకు కలిసొస్తుందని బీజేపీ భావిస్తోందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. 2023లో అధికారం కోల్పోయిన కర్ణాటకలో మళ్లీ పట్టు సాధించేందుకు కమలం పార్టీ ప్రయత్నాలు చేస్తున్నట్లు రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. ఇక..ఏపీలో కూటమి బలం, టీడీపీ, జనసేనతో ఎన్డీఏ భాగస్వామ్యం ద్వారా రాజకీయంగా, పార్లమెంటరీ పరంగా బలం పెంచుకోవాలన్నది మరో లెక్కగా విశ్లేషిస్తున్నారు.

2028ను 2029కు పొడిగిస్తారా..?

తెలంగాణ, కర్ణాటక అసెంబ్లీలకు 2028లో ఎన్నికలు జరగాల్సి ఉంది. జమిలి విధానం అమలుకు ఈ ఎన్నికల షెడ్యూల్‌ను మార్చాల్సి వస్తే రాజ్యాంగపరమైన, రాజకీయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉంది. అసెంబ్లీల గడువు పొడిగింపు లేదా ఇతర ప్రత్యామ్నాయాలపై చర్చలు రావచ్చన్నది ప్రస్తుత విశ్లేషణ.

కాంగ్రెస్‌కు కొత్త సవాలా..?

జమిలి ఎన్నికలు జరిగితే రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు, స్థానిక సమస్యలతో పాటు జాతీయ అంశాలు కూడా ప్రచారంలో ప్రాధాన్యం పొందవచ్చు. ఇది తెలంగాణలో కాంగ్రెస్‌కు, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయంగా మరో సవాలుగా మారొచ్చన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

అయితే అసలు ట్విస్ట్ ఏందంటే !

జమిలి ఎన్నికలపై చర్చలు ఒక ఎత్తయితే.. వాటి అమలు, రాష్ట్రాల అసెంబ్లీ గడువులు, రాజ్యాంగపరమైన ప్రక్రియ మరో ఎత్తు. బీజేపీ వ్యూహంపై వినిపిస్తున్న అంచనాలు నిజమవుతాయా? తెలంగాణలో కమలం లెక్కలు ఏ మేరకు కార్యరూపం దాలుస్తాయో కాలమే చెప్పాలె!

అర్హులైతే అప్లై చేసుకోండి.. లేకుంటే ఓటు గోవిందా!



ఓటు గల్లంతైందా భాయ్..? మళ్లీ ఛాన్స్ ఇచ్చిన ఈసీ! ఎస్ఐఆర్‌కు మరో పొడిగింపు..డిసెంబర్ 22 దాకా డెడ్‌లైన్!

70 లక్షల ఓట్లు తగ్గాయ్..

హైదరాబాద్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18:

ఓటరు లిస్టులో పేరు ఉందో లేదో చెక్ చేసుకున్నారా భాయ్..? లేకపోతే ఇప్పుడైనా అలర్ట్ అవ్వండి! ఎస్ఐఆర్ గడువును కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి పొడిగించింది. డిసెంబర్ 10తో ముగియాల్సిన ప్రక్రియను డిసెంబర్ 22 వరకు ఎక్స్‌టెండ్ చేసింది. అర్హులైన ఓటర్లకు మరో ఛాన్స్ ఇచ్చింది.

ఓటు ఉంటేనే ఓటరు.. లేకుంటే లిస్టులో జీరో!

రాష్ట్రంలో దాదాపు 70 లక్షల ఓట్లు తగ్గి, సుమారు 2.70 కోట్ల ఓట్లతో తుది జాబితా సిద్ధమవుతోందని సమాచారం.ముసాయిదా జాబితాలో పేరు లేని అర్హులు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించుకోవచ్చు.నోటీసులు, అభ్యంతరాలు, కొత్త దరఖాస్తుల పరిష్కారానికి డిసెంబర్ 22 వరకు అవకాశం. స్థానిక బీఎల్ఓను కలవండి లేదా 1950 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయండి.

ఇయ్యాల్టి పంచ్!

ఎన్నికలప్పుడు ఓటు కావాలంటూ నాయకుల హడావుడి.. ఇప్పుడు ఓటరు లిస్టులో పేరు కోసం జనాల పరుగు! ఓటు హక్కు మీది.. దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మీదే భాయ్! పేరు ఉందని నమ్మి కూర్చోకండి.. ఒకసారి చెక్ చేసుకోండి..

ఐదు లక్షల బీమా.. పేద కుటుంబానికి ధీమా!

ఇందిరమ్మ జీవిత బీమాపై శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ప్రచారం..

అంబర్ పేట, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18

: పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ కోరారు. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ లభిస్తుందని తెలిపారు. 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న కుటుంబ సంపాదన సభ్యుల వివరాలను ఆధార్, మొబైల్ నంబర్‌తో సహా కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

పెన్షన్ హామీలు ఎక్కడ భాయ్.. మాటలకేనా సంక్షేమం?

రూ.4 వేల ఆసరా ఏది? దివ్యాంగులకు రూ.6 వేల భరోసా ఎప్పుడు? ఎర్రబోలు నరసింహారెడ్డి

అంబర్ పేట, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18

: ఎన్నికల ముందు ఇచ్చిన పెన్షన్ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబోలు నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ. 4 వేల ఆసరా పెన్షన్, దివ్యాంగులకు రూ. 6 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. పెన్షన్ పెంపు ఎప్పటి నుంచి అమలు చేస్తారు? కొత్తగా దరఖాస్తు చేసుకున్న అర్హులకు ఎప్పుడు మంజూరు చేస్తారు?పెంపుపై ప్రభుత్వం స్పష్టమైన గడువు ఎందుకు ప్రకటించడం లేదు? అని పేదల సంక్షేమం ఎన్నికల హామీతో ముగియకూడదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



చెత్తకు చెక్ పెట్టాలె..

అంబర్‌పేటను క్లీన్ చేయాలె!

అధికారులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ క్లాస్..

అంబర్ పేట, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18:అంబర్‌పేటలో చెత్త కుప్పలకు ఫుల్‌స్టాప్ పెట్టి, నియోజకవర్గాన్ని క్లీన్‌గా ఉంచడమే టార్గెట్‌గా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ జోనల్ అధికారులతో స్పెషల్ మీటింగ్ పెట్టారు. చెత్త తొలగింపు, రోడ్ల క్లీనింగ్, డ్రైనేజీల మెయింటెనెన్స్‌పై నిరంతర నిఘా పెట్టాలని ఆదేశించారు. ఏ డివిజన్‌లోనూ శానిటేషన్ విషయంలో నిర్లక్ష్యం ఉండొద్దని స్పష్టం చేశారు. అధికారులు సమన్వయంతో పనిచేసి అంబర్‌పేటను స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని సూచించారు.

అయ్యప్ప మాల.. పూజా బుక్కుల జోరు!

కేటీఆర్‌కు, హరీష్‌రావుకు పూజా విధానం పుస్తకాలు అందజేసిన దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్





అంబర్ పేట, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18:

అయ్యప్ప స్వామి భక్తులకు పూజా విధానం ఈజీగా తెలిసేలా గోల్నాక మాజీ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ మూడేళ్లుగా పూజా పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీష్‌రావుకు పుస్తకాలు అందజేశారు. డిసెంబర్ 2న జరిగే అయ్యప్ప పడి పూజ కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను కూడా అందించారు. భక్తి సేవలో లావణ్య తనదైన ముద్ర వేస్తున్నారు.

నీళ్లున్నాయని వృథా చేస్తే.. రేపు కష్టాలే అన్నా!

మల్లికార్జున నగర్‌లో లీకేజీపై చుక్క జగన్ ఫైర్.. వాటర్ సేవ్ చేయాలని పిలుపు

అంబర్ పేట, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18: బాగ్ అంబర్‌పేట మల్లికార్జున నగర్ మెయిన్ రోడ్డుపై నీటి లీకేజీని రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చుక్క జగన్ పరిశీలించారు. వాహనాలు కడగడానికి, వీధులు శుభ్రం చేయడానికి తాగునీటిని వృథా చేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నీటి సరఫరా సమయంలో గేట్‌వాల్వులు మూసివేయకుండా నీళ్లు వదిలేయడం సరికాదన్నారు. భవిష్యత్తులో నీటి కొరత మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రోడ్డుపై వృథాగా పోతున్న నీటి లీకేజీని వెంటనే అరికట్టాలని అధికారులను కోరారు.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



మార్కెట్‌కు మస్త్ షాక్.. సెన్సెక్స్ 500 పాయింట్ల డౌన్!

వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18

:స్టాక్ మార్కెట్‌లో బుధవారం బేర్‌ల దెబ్బకు బుల్స్ బెంబేలెత్తినయ్! సెన్సెక్స్ 500 పాయింట్లు పతనమై 82,031 దగ్గర ఆగింది. నిఫ్టీ 159 పాయింట్లు జారి 25,227కు చేరింది. విదేశీ పెట్టుబడుల విత్‌డ్రా, గ్లోబల్ మార్కెట్ల నెగెటివ్ సంకేతాలు, రూపాయి బలహీనతతో ఇన్వెస్టర్ల జేబులకు గండి పడింది. బ్యాంకింగ్, ఐటీ, ఆటో షేర్లలో అమ్మకాల జోరు కొనసాగింది.



ఫీజులు కట్టరా సర్కారూ..

మా సర్టిఫికెట్లు ఎక్కడ భాయ్!

హైదరాబాద్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18:

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం విద్యార్థుల ఆందోళన

ఉధృతమైంది. సుమారు ఆరు లక్షల మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందక ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటున్నాయని ఎంపీ ఆర్. కృష్ణయ్య మండిపడ్డారు. పగిళ్ల సతీష్ నాయకత్వంలో వేలాది మంది స్టాన్లీ కాలేజీ నుంచి బషీర్‌బాగ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.
ఇచ్చిన మాట ప్రకారం బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రతి ఇంటికి రూ.5 లక్షల ధీమా..

ఇందిరమ్మ బీమా స్కీమ్ షురూ!

హైదరాబాద్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18:

పేద కుటుంబాలకు తెలంగాణ సర్కారు గుడ్ న్యూస్! 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం నవంబర్ 19 నుంచి ప్రారంభం కానుంది. అర్హులైన 18--59 ఏళ్ల మధ్య వయసున్న ప్రతి కుటుంబంలో ఒక సంపాదించే వ్యక్తికి బీమా కల్పిస్తారు.
మరణిస్తే కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందుతుంది. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. డిసెంబర్ 18లోగా నమోదు పూర్తి చేయనున్నారు.



కుల్గాంలో ఉగ్రవాదికి ఖతం..

అమిత్ షా నుంచి సెక్యూరిటీ టీమ్‌కు శభాష్!

వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18



:జమ్మూ కశ్మీర్‌లోని కుల్గాంలో భద్రతా దళాలు భారీ ఆపరేషన్ నిర్వహించాయి. లష్కరే తొయిబా ఉగ్రవాది లతీఫ్ భట్‌ను మట్టుబెట్టినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. మరో ఉగ్రవాది ఉమర్ నిసార్ కూడా అంతకుముందు జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమైనట్లు తెలిపారు. ఆర్మీ, జమ్మూ కశ్మీర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సమన్వయాన్ని అభినందించారు. భద్రతా సిబ్బంది ధైర్యసాహసాలకు దేశం సెల్యూట్ చేస్తోందన్నారు.



బడిపిల్లలకు వాటర్ ట్రీట్‌మెంట్..పొంగులేటి చేతుల మీదుగా ప్రారంభం!

హైదరాబాద్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18:

పిల్లల చదువుతో పాటు ఆరోగ్యమూ ఇంపార్టెంట్ అంటున్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ రూ.2 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు. స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



టెన్త్ పిల్లలకు కిషన్ రెడ్డి గిఫ్ట్.. 4,741 మందికి ఫీజుల ఫ్రీ!

హైదరాబాద్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18

:పేదోడి చదువుకు పైసల అడ్డంకి ఉండొద్దంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాసటగా నిలిచారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని 87 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 4,741 మంది పదో తరగతి విద్యార్థుల పరీక్షా ఫీజులను స్వయంగా చెల్లించారు. గతంలోనూ పుస్తకాలు, దుస్తులు, బెంచీలు, తాగునీటి సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థులకు అండగా నిలిచారు. ఆయన నిర్ణయంపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

యూపీ ఎన్నికలకు బీజేపీ మాస్టర్ ప్లాన్.. ఆరు యాత్రలతో జనాల్లోకి!



వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18:

యూపీ ఎన్నికల సమరానికి బీజేపీ ఇప్పటినుంచే కత్తులు దూస్తోంది. ఆరు ప్రాంతాల్లో జన ఆశీర్వాద్ యాత్రలు, బూత్ స్థాయి సమావేశాలతో ప్రజల్లోకి వెళ్లాలని ప్లాన్ చేస్తోంది. ప్రధాని మోదీ, అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ప్రచారంలో పాల్గొనే అవకాశముంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లనూ రంగంలోకి దించేందుకు కసరత్తు చేస్తోంది. చివరగా లక్నోలో భారీ సభ నిర్వహించాలన్నది వ్యూహం.



పుస్తకాలకే పరిమితం కాదు..

తెలంగాణ దర్శిని టూర్లతో విజ్ఞాన విహారం!

హైదరాబాద్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18

:బడిలో పాఠాలు.. బయట ప్రపంచ జ్ఞానం.. విద్యార్థుల కోసం తెలంగాణ సర్కారు 'తెలంగాణ దర్శిని' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రూ.26.30 కోట్లతో సుమారు 2.92 లక్షల మంది విద్యార్థులకు విద్యా పర్యటనలు నిర్వహించనుంది. గోల్కొండ, చార్మినార్ నుంచి రామప్ప, లక్నవరం, అమ్రాబాద్ అడవుల వరకు చారిత్రక, ప్రకృతి ప్రదేశాలను చూపించనున్నారు. ఒక్కో విద్యార్థిపై రోజుకు రూ.900 ఖర్చు చేయనున్నారు. చిన్నారులకు విజ్ఞానంతో పాటు విహారయాత్ర మజా కూడా!

భూమికి ఒక్క కాంతి రోజు దూరం.. వాయేజర్-1 విశ్వంలో రికార్డు!

వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18



: మనిషి తయారు చేసిన అంతరిక్ష నౌక వాయేజర్-1 మరో చరిత్ర సృష్టించింది. భూమి నుంచి సుమారు 25.9 బిలియన్ కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఒక కాంతి రోజు మైలురాయిని చేరుకుంది. 1977లో ప్రయోగించిన ఈ వ్యోమనౌక ఇప్పటికీ విశ్వ రహస్యాలను భూమికి చేరవేస్తోంది. గురుడు, శని గ్రహాలను పరిశీలించిన ఈ నౌక ప్రస్తుతం సౌర కుటుంబం వెలుపల అంతరిక్షంలో దూసుకెళ్తోంది. దాదాపు 50 ఏళ్ల ప్రయాణం.. నిజంగా సైన్స్‌కు సలాం!

సాగర్ నీళ్లపై సర్కారుకు సవాల్.. చంద్రబాబు, మోదీ, రేవంత్‌పై కేటీఆర్ ఫైర్!



హైదరాబాద్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18

:తెలంగాణ నీటి వాటాకు గండి కొడుతున్నారంటూ కేటీఆర్ ఘాటు విమర్శలు చేశారు. నాగార్జునసాగర్ నుంచి ఏపీ 90 టీఎంసీల నీటిని తరలించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కేంద్రం సహకరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉంటోందని మండిపడ్డారు. హైదరాబాద్ సహా పలు జిల్లాలకు తాగునీటి కష్టాలు తప్పవని హెచ్చరించారు. కేఆర్ఎంబీకి లేఖ రాశారా? తెలంగాణ నీటి హక్కుల కోసం పోరాడతారా? అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు.

అమెరికా గ్రీన్ కార్డుకు కొత్త కండిషన్లు.. విదేశీయులకు టఫ్ టైమ్!



వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18:అమెరికాలో ఉద్యోగ ఆధారిత గ్రీన్ కార్డుల కోసం ఇక అంత ఈజీ కాదంటోంది ట్రంప్ సర్కారు. విదేశీ ఉద్యోగుల నియామకానికి ముందు అమెరికన్లకు ప్రాధాన్యం ఇవ్వాలంటూ కొత్త నిబంధనలు ప్రతిపాదించింది. ఉద్యోగ ప్రకటనల గడువును 30 రోజుల నుంచి 90 రోజులకు పెంచే యోచనలో ఉంది. జాబ్ పోర్టల్స్, సోషల్ మీడియా ద్వారా నియామకాలు చేపట్టాలని సూచిస్తోంది. నర్సులు, ఫిజికల్ థెరపిస్టులు సహా విదేశీ నిపుణుల నియామకాలపైనా కొత్త నిబంధనల ప్రభావం పడే అవకాశం ఉంది.

ఆర్థిక వ్యవస్థకు డేంజర్ బెల్స్..

అదానీ, అంబానీలపైనే రాహుల్ గురి!

వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18:



భారత ఆర్థిక వ్యవస్థ ప్రమాదంలో ఉందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీలో విద్యార్థులతో మాట్లాడుతూ నిరుద్యోగం పెరుగుతోందని, విద్యావ్యవస్థ బలహీనపడుతోందని విమర్శించారు. మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా ఆశించిన ఫలితాలు ఇవ్వలేదన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, వ్యవసాయ రంగం దెబ్బతింటున్నాయని.. కొద్దిమంది బడా వ్యాపారవేత్తలే ఎదుగుతున్నారని వ్యాఖ్యానించారు.

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాల NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



బిగ్‌బాస్‌లో బిగ్ ట్విస్ట్.. త్రిగుణ్‌కు ముకేష్ గౌడ గట్టి పోటీ!

సిన్మా ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18:

ఫ్యామిలీ వీక్‌తో విన్నర్ ఫిక్స్ అనుకున్నారోచ్.. కానీ ఓటింగ్‌లో సీన్ ఉల్టా పుల్టా.. త్రిగుణ్, ముకేష్ గౌడ మధ్య నువ్వా నేనా అన్నట్టు ఫైట్ నడుస్తోంది. ఇద్దరూ కలిపి సుమారు 60 శాతం ఓట్లు పంచుకుంటున్నట్టు అనధికారిక పోల్స్ చెబుతున్నాయి. కొన్ని పోల్స్‌లో ముకేష్ ముందుంటే.. మరికొన్నింటిలో త్రిగుణ్ దూసుకొస్తున్నాడు. అసలు కప్పు ఎత్తేది ఎవరోనని అభిమానుల్లో ఫుల్ సస్పెన్స్..



కాఫీ కలర్‌లో కిర్రాక్ కిక్కు..

మనస అందానికి ఫిదా కావాల్సిందే!

సిన్మా ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18:ఎస్పెస్సో బ్రౌన్ డ్రెస్‌లో మనస వారణాసి అందాల జల్సా చేసింది. అటు పక్క కటౌట్లు.. ఇటు వెనుక అందాల మెరుపులు.. స్లీవ్‌లెస్ లుక్‌తో ఫోటోలకు పోజులిచ్చి అభిమానుల మనసుల్లో మధురమైన వైబ్స్ నింపింది.




లావెండర్ బ్లూ టాప్‌లో అరాచకం..

అందాల షో అదుర్స్!

సిన్మా ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18

:లావెండర్ బ్లూ టాప్.. రంగురంగుల స్కర్ట్‌తో అనన్య నాగల్లా గ్లామర్ మెరుపులు మెరిపించింది. అందమైన వి నెక్‌లైన్.. సైడ్ కటౌట్‌తో స్టైలిష్ పోజులిస్తూ ఫ్యాషన్ లవర్స్‌ను ఫిదా చేసింది. లుక్ చూస్తే చూపు తిప్పుకోవడం కష్టమే..



వారణాసికి ఐపీఎల్ సెగ..

ఏప్రిల్‌కు బదులు జూలైలోనా?

సిన్మా ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18:

మహేశ్ బాబు--రాజమౌళి కాంబోపై అంచనాలు ఆకాశంలో ఉంటే.. విడుదల తేదీపై కొత్త టెన్షన్ మొదలైంది. ఏప్రిల్ 7న రావాల్సిన వారణాసి ఐపీఎల్ పోటీతో జూలై చివరికి వాయిదా పడొచ్చంటూ ఫిలింనగర్‌లో టాక్. షూటింగ్ పూర్తయి, నిర్మాణానంతర పనులు జరుగుతున్నట్టు సమాచారం. అయితే తేదీ మార్పుపై చిత్రబృందం అధికారిక ప్రకటన చేయలేదు. అభిమానులూ.. వెయిట్ చేయాల్సిందే..



బండ్ల గణేష్‌కు కోర్టు షాక్..

ఏడాది జైలు శిక్ష!

సిన్మా ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18:

చెక్ బౌన్స్ కేసులో నటుడు, నిర్మాత బండ్ల గణేష్‌కు ఒంగోలు కోర్టు ఏడాది సాధారణ జైలు శిక్షతో పాటు రూ.95 లక్షల జరిమానా విధించినట్లు సమాచారం. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన చెక్ చెల్లకపోవడంతో బాధితుడు కోర్టును ఆశ్రయించారు. విచారణలో నేరం రుజువైనట్లు కోర్టు తీర్పు వెలువరించింది. కోర్టు ఖర్చులు కూడా చెల్లించాలని ఆదేశించింది. టాలీవుడ్‌లో ఈ తీర్పు హాట్ టాపిక్ అయింది.



ఎరుపెక్కిన అందాల తెర.. సబ్బీ సూరి గ్లామర్ దర్బార్!

సిన్మా ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18

:క్రిమ్సన్ రెడ్ బాడీకాన్ డ్రెస్‌లో సబ్బీ సూరి అదరగొట్టింది. పొరదర్శక మెష్ స్లీవ్స్.. నడుము డిజైన్‌తో గ్లామర్‌కు కొత్త నిర్వచనం చెప్పింది. ఎర్రటి అందాల మెరుపులతో కెమెరా కళ్లన్నీ తనవైపే తిప్పుకుంది. ఫ్యాషన్ ఫీవర్ అంటే ఇదే భాయ్!

రూ.50 లక్షల జీతానికి గుడ్‌బై.. తల్లీకూతుళ్ల ఆధ్యాత్మిక బాట!

వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18



:కోట్ల విలువైన సుఖాలు.. లక్షల జీతాలు వదిలేసి సన్యాసం వైపు అడుగులు వేశారు ఓ తల్లీకూతుళ్లు! ఐఐఎం బెంగళూరులో ఎంబీఏ చేసిన 37 ఏళ్ల అక్షిత జైన్.. ఫోక్స్‌వ్యాగన్‌లో ఏడాదికి రూ.50 లక్షల జీతం అందుకుంటూ ఉద్యోగం చేశారు. ఆమె తల్లి శిరోమణి బజాజ్ కూడా ఐఓసీఎల్‌లో 37 ఏళ్లు పనిచేశారు. జైన మతంలోని అహింసా సిద్ధాంతానికి ఆకర్షితులై ఇద్దరూ ఆధ్యాత్మిక జీవనాన్ని ఎంచుకోవడం ఇప్పుడు చర్చనీయాంశం!

చాక్లెట్లు కొనిస్తానని తీసుకెళ్లి.. కన్నబిడ్డలనే కాలువలోకి తోశాడా!

వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18:



అయ్యో పాపం.. పసిపిల్లల పాలిట కన్నతండ్రే కాలయముడయ్యాడనే ఆరోపణలు మహారాష్ట్రలో కలకలం రేపుతున్నాయి! ఐదేళ్ల శ్యామ్, ఏడేళ్ల ఆర్యన్‌లకు చాక్లెట్లు, వడాపావ్ కొనిస్తానని తీసుకెళ్లిన తండ్రి సోమనాథ్.. జయక్వాడి కాలువలోకి తోసినట్లు పోలీసులు చెబుతున్నారు. నవంబర్ 16న జరిగిన ఈ ఘటనలో తండ్రిని అదుపులోకి తీసుకున్నారు. నవంబర్ 18 వరకు చిన్నారుల ఆచూకీ లభించలేదు. అసలు కారణాలపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

భార్య వేధింపులంటూ సెల్ఫీ వీడియో..యువకుడి అదృశ్యం!



వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 18

:నాకీ బతుకు వద్దంటూ కన్నీటి గోడు.. మహబూబ్‌నగర్ జిల్లా యువకుడి సెల్ఫీ వీడియో కలకలం రేపింది. బాలానగర్ మండలం మోతీఘనపూర్‌కు చెందిన శివప్రసాద్ (23) భార్య వేధింపులు భరించలేకపోతున్నానని తల్లిదండ్రులకు వీడియో పంపాడు. అనంతరం హైదరాబాద్ వైపు బయలుదేరి కొత్తూరు వద్ద స్కూటీ వదిలి అదృశ్యమయ్యాడు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు గాలింపు చేపట్టారు.

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396